తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
23 మార్చి 2024

పేజీలు : 08



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ

**చెన్నూర్, మార్చి, 22 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ పేరు కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబును కలిసి సన్మానించి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాకా కుటుంబం పెద్ద పెల్లి పార్లమెంట్ స్థానం తో ఉన్న సన్నిహిత్యం మనవడిగా ఉన్న మంచి పేరు ఉన్న,గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో పెద్దపెల్లి ఎంపీ టికెట్ పైన ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్న ఉత్కంఠ వంశీకి కేటాయించడంతో వీడినట్టు అయింది.

**అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు**

- బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న
- 31వ డివిజన్ శాయంపేట లో అక్రమ వెంచర్ల తొలగింపు

3

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి
- ములుగు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి, మార్చి 22(జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ములుగు నియోజక వర్గం ఈ ఆర్ ఓ ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ లతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రచారం పాఠశాలలో నిర్వహించవద్దని, ఎక్కడ చిన్న పిల్లలను ఉపయోగించడానికి వీలు లేదని, ప్రచారంలో భాగంగా వ్యక్తిగత విమర్శలు, దాడులు చేయరాదని, గతంలో ములుగు లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, ప్రస్తుతం అదే స్ఫూర్తితో రాబోయే లోక్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్వేషాలు పెంచే విధంగా మిగతా 2లో..

# కేంద్రంలో ఏ పార్టీ ఉన్నా నిధులు తెస్తా

- వెయ్యి కోట్లతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దిన ఘనత నాదే...
- ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్‌కి పంపిస్తే అభివృద్ధి చేస్తా....
- అభివృద్ధి చేయడం చేతగాకనే బండి సంజయ్ అడ్డగోలు మాటలు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్



**భీమదేవరపల్లి, మార్చి 22 (జనం సాక్షి) :** అభివృద్దే నా లక్ష్యం..కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తానని.అధికార బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కి ఐదు రూపాయలు తీసుకురాలేదని కానీ నేను 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్‌కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చానని, హైదరాబాద్ నగరంతో పోటీ పడే విధంగా కరీంనగర్ ను ఏర్చిదిద్దడం జరిగిందని, కరీంనగర్ లో ఐటీ టవర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నేను ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని, ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని, 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని.2019లో ఎంపీగా తాను ఓటమి చెందిన తర్వాత ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని పేర్కొన్నారు. ఎల్కతుర్తి నుంచి భూపాలపల్లి, సిరోంచ వరకు జాతీయ రహదారి తెచ్చానని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని, కేంద్రంలోరాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా అభివృద్ధి కి నిధులు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు. మిగతా 2లో..



## కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్‌లతో పొంచి ఉన్న ప్రమాదాలు!

**ఖానాపూర్ మార్చి 22 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నివాస గృహాలకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు కంచ లేకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. శాంతినగర్ ప్రధాన దారిని ఆనుకొని ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ సరియైన కంచే బిగించకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించి కంచె లేకుండా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె బిగించి ప్రమాదాల నుండి తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి జి నాగేష్ కార్యకర్తల సమావేశం

భైంసా మార్చ్ 22 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ మిల్లులో బీజేపీ ఎంపీ అభ్యర్థి జి.నగేష్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన నగేష్ తనపై నమ్మకంతో బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ కుటుంబసభ్యులంతా నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేసేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై తమ సాయశక్తులా కృషి చేయాలన్నారు.



ఇంతకుముందు ఎంపీగా పనిచేసిన అనుభవం ఉన్న తాను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో కలిసి నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గంలో కానీ భైంసా పట్టణంలో కానీ ఎలాంటి సమస్య వచ్చిన మేమిద్దరం ముందుండి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దీనికి ప్రతీ కార్యకర్త సహాయ సహకారాలు ఎంతో అవసరమని చెప్పారు. ఇంతకుముందు ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీలో సంసిద్ధతతో పనిచేశానని ఇప్పుడు బీజేపీ పార్టీకి అనుగుణంగా పనిచేస్తానని అన్నారు. ఇందుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఎలా చెబితే అలా చేయడానికి చివరికి భైంసా సుద్దవాగులో దూకడానికైనా నేను సిద్ధమేనని అన్నారు. బిజెపి నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. కార్యకర్తలు నాయకులు ఎలాంటి అపోహలకు వెళ్ళొద్దని తనను భారతీయ జనతా పార్టీ కుటుంబంలో ఒక మనిషిగా చూస్తారని భావిస్తున్నానని అన్నారు. మనందరి లక్ష్యం ఒకటేనని నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధాని చేయడం అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు-

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



బోథ్ మార్చి22 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బోథ్ నియోజక వర్గ పరిధిలోని బీంపూర్, తాంసి మండలంలోని పోలింగ్ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41,42 పోలింగ్ కేంద్రాలకు సంబందించి మార్పులు చేయడం జరిగిందని,గత ఎన్నికలలో సరైన ర్యాంప్ టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక పోవడంతో వీటిని మార్చడం జరుగుతుందని అన్నారు. తంసి బి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఖచ్చితంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు బెల్సారీ రాంపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం తాంసి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అన్ని గదులను పరిశీలించి సలహాలు సూచనలిచారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు ఎంపిడిఓ లు హస్తకళా కారుడు ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన ఈ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ శ్రీరాంపూర్ జి ఎం సంజీవరెడ్డి



చెన్నూర్, మార్చి, 22 (జనం సాక్షి)బీ పట్టణంలోని శివలింగాపూర్ 2 ఇంక్లైన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంటును ఈ అండ్ ఎం డైరెక్టర్ సత్యనారాయణ శ్రీరాంపూర్ జి యం సంజీవరెడ్డి సందర్శించి ఏప్రిల్ 15లోగా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం చాలని అధికారులకు సూచించారు. 11 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలిస్తూ రక్షణతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సోలార్ జానకి రామ్, ఎస్ ఓ టు డైరెక్టర్ ఈ అండ్ ఎం కె వి రావు ,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం సోలార్ శ్రీనివాస్, అప్పారావు, డీజీఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, ఈపిసి కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనం సాక్షి) : గీసుగొండ మండలం లోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుక గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అర్చకుడు కాందారి రామాచార్యుల ఆధ్వర్యంలో నిత్య హోమం, ధ్వజారోహణ నిర్వహణ అనంతరం భక్తుల కోలాహలం నడుమ భూనీలా దేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులను, అశ్వవాహనంపై గుట్ట చుట్టూ ఊరేగించారు.అనంతరం కళ్యాణ మండపంలో కళ్యాణ వేడుక నిర్వహించారు.ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడానికి ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. డ్రోన్ ల సహాయం తో దేవత ఉత్సవ మూర్తుల పై పూల వర్షం కురిపించిన తీరు



అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఈవో శేషగిరి ఎంపీపీ భీమ గాని సౌజన్య ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,ఆలయ ఈ వో శేషాద్రి, భక్తులు నాగేశ్వరరావు, సరోజ స్వామి చౌహాన్, వంకుడోత్ బాలరాజ్, సాయిలి ప్రభాకర్ పటేల్,మని గోపాల్, రాఘవేంద్ర, బాదావత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితా లో పేరు లేని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన

బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామపంచాయతీలో శుక్రవారం శ్రీరాజరాజేశ్వర స్వామి శివాలయం విగ్రహ ప్రతిష్టాపన చేశారు. వేద పండితుల ప్రత్యేక పూజలు చేసి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. ఆలయం ఎదుట దగ్గర ధ్వజస్థంభం ప్రతిష్టించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ల గౌడ్, మండల మహిళ నాయకురాలు ఉయ్యాల మల్లిక,గట్టు బానేష్, గుండ్ల సోమారం మాజీ సర్పంచ్ సింగతి తిరుపతి, ఓబీసీ మండల యూత్ అధ్యక్షులు పోలవేణ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసమే ప్రక్షాళన

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



పాలకుర్తి, మార్చి 22 (జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టం చేసేందుకే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, టి పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, తో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలో ఎంతటి వారైనా పార్టీ క్రమశిక్షణ చర్యలకు కట్టుబడి ఉండాలని సూచించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. పార్టీలో చేర్పులు మార్పులు తప్పనిసరి అని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారు, కాబట్టే దేవరుప్పుల మండల అధ్యక్షుడిని మార్చామని తెలిపారు. మార్పు పై కొంతమంది చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని సూచించారు. దేవరుప్పుల మండలంలోని 28 గ్రామాల గ్రామ అధ్యక్షులు కార్యదర్శుల అభిప్రాయం మేరకే మండల అధ్యక్షున్ని మార్చామని తెలిపారు. నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల పై వారు స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుంద న్నారు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తికి పార్టీలో తప్పకుండా సముచిత స్థానం దక్కుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, పదవులు ముఖ్యం కాదని గతంలో పదవుల నుండి తొలగించినప్పటికీ ఎలాంటి ఆందోళనలు చేపట్టలేదని అన్నారు.తొందరపడి పార్టీ అధిష్టానం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని సూచించారు. దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాము మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామాల పార్టీ అధ్యక్షుల నిర్ణయం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తనను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాస్ హరీష్, కొడకండ్ల మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, జలగం కుమార్, తోట పాండు కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రంలో ఏ పార్టీ ఉన్నా నిధులు తెస్తా

కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో నయాపైసా పని చేయని బండి సంజయ్ ఉపాధిహామీ పథకానికి నిధులు తెచ్చానని మాట్లాడటం విడ్డూరంగా ఉందని... అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు బండి సంజయ్ పుట్టక ముందు నుంచి ఉన్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడం చేతగాకనే బండి సంజయ్ గాలిమాటలు. మాట్లాడుతున్నారని అన్నారు. బండి సంజయ్ బడి తేలేదు..గుడి తేలేదు. బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..ఒక్క నవోదయ బడి సాధించలేదు ఇప్పుడు ఏం అభివృద్ధి చేశాడని ప్రజల వద్దకెళ్లి ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లడటం జరిగిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం.ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవిందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, రచ్చ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ఘనవిజయం

- రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్
- జిల్లాలో మహిళా సదస్సు ఏర్పాటు
- బీఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు చరమ గీతం




**జనగామ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :** స్థానిక కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారని, తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్లో ముంగేసిందని, ఏడు నుండి ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో గ్రామ పంచాయతీకి రావలసిన నిధులను గత పాలకులు రాకుండా ఆలస్యం చేశారని, ద్వారా కొంతమంది సర్పంచులు వారి ఆస్తుల అమ్ముకోవడం, మహిళా సర్పంచులు అయితే వారి పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని, గ్రామ పంచాయతీలకు రావలసిన అన్ని నిధులను విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఉత్సాహాన్ని నింపడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను వివరిస్తూ ప్రజల్లో దూసుకుపోతమన్నారు. రానున్నా 10, 15 రోజులలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జిల్లాలో కూడా మహిళా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

# అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు

- బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న
- 31వ డివిజన్ శాయంపేట లో అక్రమ వెంచర్ల తొలగింపు



**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనం సాక్షి) :** నగర పరిధిలోని 31 డివిజన్ శాయంపేట్ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351లలో అనుమతులు పొందకుండా అక్రమంగా చేసిన లే ఔట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖాలిల్ ఆధ్వర్యంలో డిఆర్ఎఫ్ సిబ్బంది, జెసిబి డోజర్ సహాయంతో వెంచర్లలో ఏర్పాటు చేసిన మట్టి రోడ్లు, హద్దురాళ్లను తొలగించారు. వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో వెంచర్లు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం టిఎస్ బి-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందిన తరువాత మాత్రమే నిబంధనకు లోబడి వెంచర్లు చేయడం, హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, నిబంధనలు బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు నిబంధనల ప్రకారం లే ఔట్లకు అనుమతులు ఉన్న సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని, అక్రమ లే ఔట్‌లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడి, ఆర్థికం గా నష్టపోవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి విద్యార్థిని మృతి

**చిట్యాల మార్చి 22( జనంసాక్షి)** పురుగుల మందు తాగి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని కాల్వపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన భీముని నరసింహులు కుమార్తె భీముని వైష్ణవి(17) బెల్లంపల్లిలోని గౌట్ పాలిటెక్నిక్, భారత్లో సెకండ్ ఇయర్ కాగా క్లాస్ రూమ్ లో ఫ్రెండ్ రాహుల్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించిందని హెచ్ ఓ డి, తన తండ్రికి చెప్పి ఇంటికి పంపించగా, మరుసటి రోజు ఈ నెల 17న ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్ పోయి తిరిగి పురుగుల మందు తెచ్చుకొని తాగి బయటకు వచ్చి కేకలు వేస్తుండగా తండ్రి నరసింహులు ఎంజీఎం హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా 21న రాత్రి 8:30 గంటలకు మృతి చెందిందని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ పేర్కొన్నారు.

# డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్‌కు పదవి ఇవ్వాలి



**డోర్నకల్, మార్చి 22 (జనం సాక్షి) :** 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతంకొరకు అహర్నిశలు కృషిచేస్తూ కష్టకాలంలో కార్యకర్తలను అండగా నిలుస్తున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు డా లకావత్ లక్ష్మినారాయణ నాయక్ అని తెలంగాణ పారా మిలిటరీ వెల్ఫేర్ సోసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ తేజావత్ రవీందర్ నాయక్ అన్నారు. డోర్నకల్ మండలం బొడ్రాయితండా గ్రామంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానం గుర్తించి డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ను రాజ్యసభ లేదా ఎమ్మెల్సీగా సముచిత స్థానం కల్పించి గిరిజన శాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. డాక్టర్ వృత్తిలో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తన లకావత్ ధన్వాంతి 2006 - 2011 మధ్య కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా పాలనా అందించిన అనుభవం ఆయనకు ఉందని గుర్తుచేశారు. 2018లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియామతులై సరికొత్త వ్యూహంతో కార్యకర్తలను, పార్టీని బలోపేతంచేసి 2023 శాసన సభ ఎన్నికలో మామిడిల యశస్విని రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలక పాత్ర పోసించారన్నారు. టీపీసీసీ సీనియర్ నాయకులు సమర్థుడైయినా డా లకావత్ లక్ష్మినారాయణ నాయక్ కి రాజ్యసభ లేదా ఎమ్మెల్సి గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆయన కోరారు.

# నా భర్త మరణానికి కారణమైన వారిని శిక్షించాలి



**బచ్చన్నపేట మార్చి 22( జనం సాక్షి) :** తన భర్త చావుకు కారణమైన తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ కొలిపాక సుమన్ను . ఎంసీ రవీందర్ ను చట్ట పరంగా శిక్షించాలని పడమటి కేశపురం గ్రామానికి చెందిన కొవ్వాట శ్యామల పోలీసులను ఆశ్రయించింది. వివరాల్లోకి వెళితే బచ్చన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగం నిర్వహిస్తున్న కొలిపాక సుమన్ తన భర్త కొమ్మాట రఘుపతి దగ్గర సర్వే నంబర్ 75. 76 భూమి రికార్డుని నీ పేరు మీద చేపిస్తానని నాలుగు లక్షల 50 వేల రూపాయలు తీసుకొని చివరకు భూమి నీ పేరు మీద కాదు నీకు డబ్బులు ఇవ్వను అన్నందుకు నా భర్త మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని నా భర్త ఆత్మహత్య కారణమైన సుమన్ను. ఆయనకు సహకరించిన ఎంసీ రవీందర్ ను శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిసన వ్యక్తం చేసింది అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. నాకు ముగ్గురు కుమార్తెలు పెద్ద దిక్కును కోల్పోయిన మా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మార్వో విశాలాక్షి మాట్లాడుతూ వివరాలు తెలుసుకొని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్సై సతీష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని తెలిపారు

# ఉపాధి హామీ మెటీరియల్ పనులు పరిశీలించిన ఎంపీడీవో రాజు



**వెంకటాపూర్,మార్చి 22(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట, లక్ష్మీపురం గ్రామాలలో శుక్రవారం వెంకటాపూర్ ఎంపీడీవో రాజు ఉపాధి హామీ మెటీరియల్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ మెటీరియల్ పనులు పూర్తి చేసుకుంటే మీకు రావాల్సిన మొత్తం రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి పని గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వారి వెంట ఏపీవో నారగోని సునీత, పంచాయతీ కార్యదర్శులు దుర్గ ప్రసాద్ , రమేష్,ఈసి సురేష్ ,టెక్నికల్ అసిస్టెంట్ కుమార్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్, రామాచారి తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు నమోదుపై అవగాహన ర్యాలీ

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 22 (జనం సాక్షి) :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి,ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న ఘన్పూర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఘన్పూర్ ఎన్నికల( ఎస్వీఈఈపి) అనగా సిస్టమాటిక్ ఓటర్ ఎలక్టోరల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్ (బిఏజి ) ప్రోగ్రాం కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి పోలింగ్ స్టేషన్ నందు ఉన్న బిఎల్ఓలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశకార్యకర్తలు, స్వయం సహాయక మహిళబృందాలవారు ఆ పోలింగ్ కేంద్రం సంబంధించిన ఓటర్లు తో పోలింగ్ కేంద్రం పరిధి లో ర్యాలీ, పోలింగ్ కేంద్రం నందు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినారు. ఇట్టిర్యాలీలో ఎన్నికల నినాదాలు చేస్తూ పోలింగ్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలింగ్ కేంద్రం నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్,ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ కుమార్, సీనియర్ నాయకులు సత్యనారాయ ణ, ఆర్ఐ అర్జున్ , రవీందర్లు ఐసిడిఎస్ సి డి పి ఓ ఫ్లోరెన్సీ, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుగులోత్ మోహన్ నాయక్



**డోర్నకల్, మార్చి 22 (జనంసాక్షి) :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుగులోత్ మోహన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చాపలతండా గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నాయకత్వంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి దశగా ప్రజాసేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీలో నాలుగు గ్యారెంటీలు అమలు చేశారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజా సేవకుడు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గూగులోత్ మోహన్ నాయక్ అన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**నెరడిగొండమార్చి 22(జనంసాక్షి)** ఉపాధిహామీ పథకం ద్వారా వ్యవసాయ చేన్లలో చేపట్టు తున్న బండింగ్ వర్క్ పనుల వలన రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని బుగ్గారాం గ్రామంలో ఎంపీడీఓ రాజ్ వీర్ పర్యటించి ఉపాధిహామీ పథకం కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా చేపట్టుతున్న బండింగ్ మట్టి కట్టల పనులతో నీటి నిల్వలను పెంచి భూగర్భజలాలు పెరిగి వ్యవసాయ పంట దిగుబడి పెరిగి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకని ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని,ఈ కార్యక్రమంలో జీపీ సెక్రటరీ ఉపాధిహామీ టిఏ ఎఫ్ఏ లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు సంచరిస్తే గోషాలకు తరలిస్తాం

### చైర్మన్ చిన్నం సత్యనారాయణ




**ఖానాపూర్ మార్చి 22 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన దారుల పైన పశువుల సంచారంపై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నం సత్యనారాయణ కమిషనర్ మనోహర్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. రోడ్లపై విచ్చలవిడి పశువుల సంచారం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పాదచారులు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. వెంటనే పశువుల యజమానులు వారి వారి పశువులను రెండు రోజులలోగా రోడ్లపై సంచరించకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ రోడ్లపై పశువులు యధావిధిగా సంచరించినట్లయితే వాటిని గోషాలకు తరలిస్తామని ఈ విషయాన్ని పశువుల యజమానులు గమనించాలని ముందస్తు సమాచారం తెలుపుతున్నామన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిషోర్ నాయక్, నాయకులు జన్నారపు శంకర్, సిబ్బంది మానాల శంకర్ లు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఇందిరా కుమారుడు



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 22 , ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రానికి చెందిన సాంబార్ శ్రీనివాస్ ప్రమాద వశాత్తు రెండు కాళ్ళను కోల్పోవడం జరిగింది .విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్య దర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు ఇమాన్యుల్ రాజు శుక్రవారం శ్రీనివాస్ ఇంటికివెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సింగపు రం నాగయ్య, చింత ఎల్లయ్య, ఘన్పూర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత జ్యోత్స్న,మహిళానాయ కురాలు మౌనిక, జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు,తదితరు లు పాల్గొన్నారు.

## ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధిని అడ్డుకోలేరు

### ఎమ్మెల్యే రామారావు పటేల్



**మార్చి 22 , ( జనం సాక్షి ) :నిర్మల్** జిల్లా, ముధోల్ స్థానిక కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే రామారావు పటేల్ రాష్ట్రంలో తాము అధికారంలో ఉన్నామని స్థానిక కాంగ్రెస్ నాయకులు విర్రవీగు తున్నారని ఎన్ని చేసినా అభివృద్ధిని అడ్డుకోలే రని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ బైంసాకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో 150 కోట్ల అభివృద్ధి పనులు తెచ్చిన ఘనత తనది అన్నారు. కేంద్రంలో అధికారంలో తామున్నామని మళ్లీ వచ్చేది తమదేనని, రాష్ట్రంలో పాలన సాగాలంటే కేంద్రంపై ఆధారపడాల్సిందేనన్నారు. ప్రజా ఆశీర్వాదంతో గెలిచానని, ప్రజల కోసమే పని చేస్తానని, అధికారం కోల్పోయిన వారు ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలుం వంశీకి పార్లమెంట్ టికెట్



**రామకృష్ణాపూర్, మార్చ్ 22 (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ సూపర్ బజార్ సెంటర్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో స్వర్గీయ కాకా వెంకటస్వామి చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి, పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. కాకా వారసుడు, మనవడు, చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ప్రకటించినందుకు బాణాసంచా కాల్చి, కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి, గోపతి రాజయ్య, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో గడ్డం వంశీని ఐదు లక్షల భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. కాకా కుటుంబం పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి, చెన్నూరు నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. యువ కులను పార్లమెంట్ కు పంపాలని నినాదంతో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ ,నీలం శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, ఆకుల రాజన్న, దీకొండ శ్యామ్ గౌడ్, లాడెన్, పలిగిరి కనకరాజు, పుల్లూరి కళ్యాణ్, కొక్కుల సతీష్, యూత్ నాయకులు రామకృష్ణ ,రామ్ సాయి, వెంకట రెడ్డి, అఫ్జల్, బత్తుల వేణు, గూడ సత్తయ్య, రేషవేణి మల్లేష్, వెంకటేశ్వర్లు, బాణేష్ ,మహిళా నాయకురాలు శారద, సునీత, సృజన ,రాజేశ్వరి, దీప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అకౌంట్లోను సీజ్ చేయడం దుశ్చర్యం



**భైంసా మార్చ్ 22 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆదాయపన్ను శాఖ పేరుతో కాంగ్రెస్ పార్టీ యొక్క బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడానికి నిరసిస్తూ, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శిందే ఆనందరావు పటేల్ నాయకత్వంలో మెమోరడం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అకౌంట్ ని సీజ్ చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలను ప్రభావితం చేయడమేనని, ఎన్నికల సమయంలో ఇలాంటి రూపాయి ఖర్చు చేయకుండా, అకౌంట్ లో సీజ్ చేయడము అప్రాజస్వామికంగా భావిస్తూ, వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు విరాళాల పేరుతో వచ్చే నిధులకు ఎలాంటి ఆదాయ పనులు వర్తించదని ఆయన గుర్తు చేస్తూ,గత రెండు ఎన్నికలల్లో బిజెపి పార్టీకి వచ్చినటువంటి నిధులకు ఎలాంటి ఆదాయపన్ను చెల్లించడం లేదని, బిజెపి పార్టీ అకౌంట్లను కూడా సీజ్ చేయాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అనుమల రేవంత్ రెడ్డి గారి పిలుపుమేరకు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ధనసరి సీతక్క, జిల్లా పార్టీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ పిలుపుమేరకు పట్టణంలో రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వారి కార్యాలయంలో మెమోరడం అందజేసినట్టు వారు తెలిపారు. భైంసా పట్టణ అధ్యక్షులు నడిమిశెట్టి భూమన్న, ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, కుబీర్ మండల పార్టీ అధ్యక్షులు రాథోడ్ జయరాం నాయక్, భైంసా రూరల్ అధ్యక్షులు దొడ్డికింది రామేశ్వర్, ఎన్ ఎస్ యు ఐ నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అంజద్ షేక్, మైనార్టీ నియోజవర్గ నాయకులు జావిద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుబీర్ సూర్యవంశం విలాస్ పాటిల్, మైనార్టీ నాయకులు అంజాత్ ఖాన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కుబీర్ మండలం వెన్నెల సతీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు చౌహన్ రోహిదాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వాడుకోవాలి




**దొంతలపల్లి మార్చి 22(జనం సాక్షి)**ప్రపంచం నీటి దినోత్సవం సందర్భంగా పెద్ద ముప్పారం ప్రాదమిక, ఉన్నత, ఎకశిల పాటశాలలకు చెందిన 500 మంది విద్యార్థులచే బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యములో గ్రామంలో ర్యాలీ, సమావేశం నిర్వహించి నినాదాలతో నీటి సంరక్షణా, పొదుపుగా వాడకం పై శుక్రవారం అవగాహన కల్పించి స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మానవ హారం, ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. అనంతరం ఉన్నత పారశాల ప్రాదానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షతన పాఠశాలలో నీటి పొదుపు పై వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు కందునూరి సుకన్య, యాక లక్ష్మి, స్వర్ణలత, స్వరూప విల్లేజ్ లీడర్లు గంగమ్మ, బిక్షమమ్మ, రాణిలతో పాటు CRP కవిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ మోహన్, సురేష్ బాబు, సూరం ఉపేందర్ రెడ్డి, సోమేశ్వర్ రావు, రాధా దేవి, రాజనీ దేవి, పార్వతి, మాదవి,రాములు, పాశ,రమేష్, హేమలత, మల్లికార్జున్ మహేందర్, దేవి సింగ్,మహిళా లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూమిని పేదలకు పంచాలి



## సిపిఎం నాయకులు బి వెంకట్. జి నాగయ్య

**బచ్చన్నపేట మార్చి 22( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో ఉన్నా 174 సర్వే నెంబర్ లో 8-16 గంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని 174 సర్వే నెంబర్ లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులను అట్టి స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా బి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేసి ఆక్రమించుకుంటే ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క కేసులు ఎత్తివేస్తామని చెప్తూనే గుడిసెలు వేసుకున్న పేదల పైన సిపిఎం నాయకులు పైన అక్రమ కేసులు పెట్టడం జైల్లోకి పంపడం తన కుటిల బుద్ధికి నిదర్శనం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ 174 సర్వే నంబర్ పై ఉన్న స్టేటస్కోను రద్దు చేస్తూ జిల్లా రెవెన్యూ కోర్టు ఇచ్చిన ఇచ్చిన ఆర్డర్ కాపీని మండల తాసిల్దార్ జిల్లా కోర్టుకు అందించడంలో కాలయాపన చేయడం భూ కబ్జాలకు పరోక్షంగా సపోర్ట్ చేయడమే అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్లస్థలాల సమస్య ఉండదు అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరాలుగా నివాసముంటున్న గుడిసె వాసులకు ఇవ్వడంలో ఎందుకు ఎడకని వెనకడుగు వేస్తుందని ప్రశ్నించారు. పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వానికి నయా పైసా కూడా ఖర్చు కాదన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకుంటే పట్టాలకయ్యే పేపర్ ఖర్చులు సంతకం చేయడానికి సిరా ఖర్చులు మేము భరిస్తామని వారు అన్నారు. పేదల ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకుం టున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు లేని వారికి ఇంటి స్థలాన్ని ఇచ్చి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి పేదల ప్రభుత్వం అని నిరూపించుకో వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతము నరసింహులు సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ అన్నే బోయిన శ్రీను తాడెం రాములు అన్నేబోయిన రాజు కడకంచి బాలరాజు గంగరబోయిన బుచ్చమ్మ బాశెట్టి శోభ పద్మ లక్ష్మి సుజాత హరి స్వర్ణ మల్లమ్మ హంసక్క తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడుదాం

## పిడిఎస్ యు నాయకులు ఊడుగుల వంశీ పిలుపు



**దంతాలపల్లి మార్చి 22(జనం సాక్షి)**కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను,సామ్రాజ్యవాద దోపిడిని అరికట్టాలని కోరుతూ భగత్ సింగ్ ఆశయాల కై విద్యార్థి యువత పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు నాయకులు ఊడుగుల వంశీ శుక్రవారం పిలుపునిచ్చారు. దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ఈ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి నూనూగు మీసాల వయసు నందు ఉరితాడుని చిరునవ్వుతో ముద్దాడి వీరమరణం పొందారని వారు అన్నారు.93 సంవత్సరాల కిందటనే సామ్రాజ్యవాద దోపిడిని అంచనా ఏసి సామ్రాజ్యవాద దోపిడిని ఎండగట్టండని పిలుపునిచ్చారూ. కామ్రేడ్ భగత్ సింగ్.ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులకు,కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ ఈ దేశ సంపాదన మొత్తం దోచిపెడుతున్నాడని వారు అన్నారు.చట్ట సవరణల పేరుతో నూతన చట్టాలను చేసుకువచ్చి ప్రజల హక్కులను,పౌర హక్కులను ,మానవ హక్కులను,ప్రశ్నించే గొంతుకులని నొక్కుతున్నారని వారన్నారు. విద్యార్థులకు కుల,మత భావజాలం నూరిపోస్తూ యువకు లని సామ్రాజ్యవాద చేతిలో కీలుబొమ్మను చేసి రోడ్లెక్కనివ్వకుండా పోరాటాల వైపు రానివ్వకుండా చేస్తున్నారని వారు అన్నారు .నాడు భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే విప్లవపందానించుకొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టాడు. ప్రజా సమస్యలను పెడచెవిన వ్యక్తి వారి స్వార్థం కోసమే ఈ పాలకవర్గాలు పనిచేస్తున్నాయని వారన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితి లేదు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే పరిస్థితి లేదు గ్రామాలలో వైద్యం ఇచ్చే పరిస్థితి లేదనీ వారన్నారు. నేటి యువత కూడా మలిదశ పోరాటాల వైపు చూడాలని నేటి యువత విద్యార్థులు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ఆశయాలతో పోరాడాలని ఈనెల 23 నుండి 30 వరకు గ్రామ గ్రామాన వారి వర్ధంతి సభలను జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు పి వై ఎల్ నాయకులు కొండ మహేష్ గడ్డి అఖిల్ పులిగుజ్జా మహేష్ యాకన్న ఉపేందర్ ధర్మారపు యశ్వంత్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మచారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట మార్చి 22 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉప్పల్లోజు బ్రహ్మ చారికి తెలుగు లిటరసీ లో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన బ్రహ్మచారిని ఘనంగా సన్మానించారు . అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో పుస్తకాలను రచన చేసి డ్రాయింగ్ లో ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బ్రహ్మచారికి డాక్టరేట్ రావడం గ్రామానికి మాకు ఎంతో గర్వకారమని అన్నారు. ఈ కార్యక్రమం లో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి, MPTC నల్లగొని పుష్ప -బాలకిషన్ , బచ్చన్నపేట టౌన్ ఉపాధ్యక్షులు కవ్వం రాజిరెడ్డి. గంధమల్ల కిష్టయ్య, లక్కరసు వెంకటేశం, కోశాధికారి మిన్నలపురం సిద్దులు, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనువాసు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు %వీణ%.యుసుబ్, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరెడ్డి, వలబోజు భాస్కర చారి, సీనియర్ నాయకులూ దాచేపల్లి రాజయ్య, బావండ్లపల్లి అంజయ్య, గంధమల్ల జంపయ్య, మొహిన్ రెడ్డి, అవదూత శ్రీను, బల్లెపు యాదగిరి, పందిపల్లి నర్సి రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, సూత్రమే రామకృష్ణ, లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గోలి బుచ్చి రాజు, చిమ్ముల సుధాకర్ రెడ్డి, కూరాకుల రవి ఎద్దు నాగయ్య, బుర్ర బాలమణి, ఏనుగుల కనకయ్య, యాకుబ్, కొండ్ర జార్జి, పెద్దటి యాదగిరి, పందిపల్లి యెల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నీటిని పొదుపు చేద్దాం భావితరాలకు అందిద్దాం

## ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్




**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనం సాక్షి)** ప్రపంచ నేటి దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీటి పొదుపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త ఠాగూర్ రతన్ సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క సందేశం “నీటి మరియు శాంతి” ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నీరు ప్రాణకోటికి జీవధారమని దీనిని పొదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని లేనియెడల భవిష్యత్ తరాలకు మనం ఊహించుకునే ఉంచలేని పరిణామాలు ఎదుర్కోవాల్సిన వస్తుందని ఇప్పుడు నీటిపై వ్యక్తిగత ,సామాజిక ,జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో యుద్ధాలు జరిగే అవకాశం ఉంది అని కావున ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేసి అందరికీ నీటిని అందే విధంగా చేయాలని ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా తమ చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించి నీటిని పొదుపు చేయాలని అన్నారు. అలాగే కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నీరు ప్రాణకోటికి ఎంతో ముఖ్యమని దీనిని సంరక్షించే అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ అధ్యాపకులు సామాజికకార్యకర్తలు సర్వేశ్వం ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసులో శాలివాహన జయంతి



**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసు కుమ్మరి భవనంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు శుక్రవారం జరపడం జరిగింది. ఈ సందర్భంగా శాలివాహన కుమ్మర సంఘం పెద్దలు చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఉరుసు కుమ్మరి సంఘం కుల పెద్దలు ఆవు నురి రామ్మూర్తి ప్రజాపతి ఆవునూరి నాగరాజు ప్రజాపతి ఆవునూరి ఆనందం ఆవునూరి యాదగిరి రాము ఆవునూరి ఐలేశం ముఖ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

## టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు :చుంచు శ్రీశైలం




**దంతాలపల్లి మార్చి 22(జనం సాక్షి)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్క రించడంలో పూర్తిగా విఫలమ య్యారని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్య దర్శి విష్ణువర్ధన్ ఆరోపిం చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠ శాలలో నిర్వహి ంచిన యుటిఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధానంలో అనుసరించే విధానాలలోని లోపాలను ఎత్తిచూపుతూ వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోవాలని వారు సూచిం చారు. టి పి టి ఎఫ్ బలోపేతానికి ఉపాధ్యాయ పరపతి సంఘం చాలా కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఉద్దేశించి పాఠశాలలకు ఎలాంటి సంబంధం లేదని మహిళలను ఎస్ఎంసి చైర్మన్గా నియమించడం సముచితం కాదని దీనిని టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టి సురేందర్ గుప్త, నరసింహ రావు, బొమ్మ శ్రీనివాస్, మండల అధ్యక్షులు టి రవీందర్, కార్యదర్శి యనమల శ్రీనివాస్, వేణుగోపాల్, క్రాంతి, వెంకట్ రామ్ నర్సయ్య, రమేష్, యాకయ్య, రామలింగం, బిక్షం, పద్మావతి, చంద్రకళ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఆరోగ్య జీవితానికి పోషకాహారం మేలు



**రేగొండ,మార్చ్22(జనం సాక్షి)**మండలంలోని జగ్గయ్యపేట గ్రామ అంగ న్వాడి కేంద్ర పరిధిలో శు క్రవారం సూపర్వైజర్ ఎ.రమాదేవి ఆధ్వర్యంలో పోషన పక్వాడ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి డబ్ల్యూ ఈ. నాగేశ్వరరా వు,సిపి డిఓ సిహెచ్. అవంతిక పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వడంతో పాటు,తల్లి రక్తహీనతకు గురికాకుండా ఉంటుందన్నారు. నాణ్యత, పరిమాణం ప్రకారం పోషకాహారం అందించాలని సూచించారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు పండ్లు,మునిగాకు,నువ్వులు, బెల్లం,పల్లీలు,మిల్లెట్స్,సజ్జలు, రాగులు,కొర్రలు,అంటుకొర్రలు వంటివి తీసుకోవాలన్నారు. పిల్లలు మహిళలు వృద్ధులకు సంబంధించిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని,బాల కార్మికులను అరికట్టాలని పిల్లలు చదువులో రాణించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈ డబ్ల్యూ కోఆర్డినేటర్ అనూష,ఏఎన్ఎం రాధిక,జెండర్ స్పెషలిస్ట్ మమత, అకౌంటెంట్ సురేష్,డిసిపియు కౌన్సిలర్ శైలజ, సిహెచ్ఎల్ కౌన్సిలర్ తిరుమల,ఆశా వర్కర్లు శ్రీలత, అంగన్వాడి టీచర్లు రజియా, సుమలత,సునీత,మాలతి, రమాదేవి,ఆయాలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్ల పెల్లి శ్రీధర్ రావు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 22 , ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండలంలోని పల్లగుట్టగ్రామంలో చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, దేవస్థాన శాశ్వత ధాత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పొట్లపెల్లి శ్రీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు హాజరైన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కార్యకర్తలతో కలిసి పొట్ల పెల్లి శ్రీధర్ రావుతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి పొట్ల పెల్లి శ్రీధర్ రావుకు కేక్ తినిపించి,పుష్పగుచ్ఛం అందజే సి,శాలువాతో సన్మానించి శ్రీధర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గన్ను నరసింహులు, గుర్రం రాజు, నాయకులు మామిడాల లింగారెడ్డి,భూక్య రమేష్ నాయక్,తాళ్లపెల్లిసమ్మయ్య, చిర్ర నాగరాజు, జీడి ఆనందం,జనగాం యాదగిరి,తోట సత్యం, శ్యామ్, సుధాకర్, రవీందర్రెడ్డి, భూక్యా స్వామి నాయక్, సుధాకర్, రాజు, వెంకట్, రత్నాకర్ తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 22 , ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనీ చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం అర్చకుల వేదమంత్రాల మధ్య ఘనంగా అంగర ంగ వైభవంగా జరిపించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై వెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకను వీక్షించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పై శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణం అయిపోయే వరకు ఉండి స్వామివారి కంకణం,తీర్థప్రసాదాలు తీసుకున్నా రు. స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానకార్యక్రమంకూడా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, అర్చకులు, దేవస్థాన చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి, దేవాలయ శాశ్వతదాత పొట్ల పెల్లి శ్రీధర్ రావు,ధర్మకర్తలు పెద్దినారాయణ,పుల్యాల నారాయణ రెడ్డి, జక్కుల రాజశేఖర్, కనకం మధు, గాజుల రజిని, బి బాలరాజు, పి కిరణ్ రెడ్డి, మేకల మల్లేశం, గట్టు ఎల్లయ్య, ఏ సత్యనారాయణ,బి వికాస్ రెడ్డి, ఉప్పెర గణేష్,ఎస్ మోహన్, నాయకులు మామిడాల లింగారె డ్డి, తాళ్ల పెల్లి సమ్మయ్య, జనగాం యాదగిరి, భూక్య రమేష్ నాయక్, మూలనాగరాజు ,కండ్లకోలు బాలరాజు, స్వామి నాయక్, రవీందర్,ఎల్లయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ బ్యూరో, మార్చి 22(జనంసాక్షి ):** 18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు, జిల్లాలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు బూత్ లెవెల్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకే ఈ స్వీప్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఓటు చాలా విలువైందని, ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు. బీఎల్వోలు తప్పనిసరిగా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని వారికి సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మరణించిన ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 20 మందికి ఓటు గురించి అవగాహన కల్పించాలని, అప్పుడే వంద శాతం పోలింగ్ కు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత అధికారులు, బీఎల్వోలు, ఓటర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు సంబంధిత అధికారులు, రెవెన్యూ, మునిసిపల్ సిబ్బంది, బీఎల్వోలు, ఆశాలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 098- జనగామ సహాయ రిటర్నింగ్ అధికారి అండ్ ఆర్డీఓ కొమురయ్య, డీపీఓ వినోద్ కుమార్, డీఈవో రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిటి జగన్, తహసిల్దార్ వెంకన్న, బీఎల్వోలు, ఓటర్లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విధి వెక్కిరించింది రోడ్డు పాలైన కుటుంబం

## ప్రభుత్వ సాహయం కొరకు ఎదురుచూపులు



**భీమదేవరపల్లిబీమార్చి22(జనం సాక్షి)** కథనందిక్కు లేని ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు వివరాలకు వెళితే భీమదేవరపల్లి మండలం గ్రామం కొప్పూర్ సల్లూరు అజయ్ కి తల్లితండ్రులు లేరు రెండు కండ్లు కనబడవు డాక్టర్ నిద్దరించి 100% సదరం సర్టిఫికెట్ జారీ చేయడం జరిగింది.అయినా ఫలితం లేకపోయింది గత ఐదు సంవత్సరాల కిందట పింఛన్ కొరకు అప్లై చేసుకున్నారు కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పింఛను కూడా రావడం లేదు..అజయ్ బతుకు తాత అమ్మ లా భారం. వాళ్లు వృద్ధులైన అమ్మమ్మ తాతయ్య వద్ద బ్రతుకుతున్నారు. ఆ కుటుంబాన్ని వాళ్ళ తాతయ్య కూలి పని చేసి కుటుంబాన్ని పోషించుకుంటా వచ్చారు గత కొన్ని రోజుల కిందట వాళ్ల తాతయ్యకి కాలు తీసేయడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అమ్మమ్మ తాతయ్య ఆవేదన మా మనవనికి అజయ్ కి రెండు కండ్లు పోయినాయి మా మనవనికి ఎవరు తిండి పెట్టాలని ఆ వృధా దంపతుల ఆవేదన చెందుతున్నారు. అజయ్ ఆవేదన, కానీ ఇప్పటి పరిస్థితిలో మా తాతయ్యకు ఒక కాలు లేదు నాకు ఎవరు తిండి పెట్టాలని నా బ్రతుకు నాకే భారం అనిపిస్తుంది.నాకు సరైన ఇల్లు కూడా లేకపోవడంతో ప్రభుత్వం నుండి నెల పింఛన్ మంజూరు చేసి. ప్రభుత్వం నుండి ఉండటానికి ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం చేయాలని వేడుకుంటున్నాను. నా కంటి చూపు లేకపోవడంతో దాతలు స్పందించి మా పేద కుటుంబాన్ని ఆదుకోవాలని.సాయం దాతల కోసం ఎదురుచూస్తున్నారు. దాతల సంప్రదించాల్సిన, ఫోన్ నెంబర్, 9052011417, బ్యాంకు అకౌంట్ నెం, 0209012010000095, %IFSC, code :UBI NOB209O%3, దాతల సాయం కోసం ఎదురుచూపు

జనంసాక్షి
వరంగల్ హన్మకొండ జనగాం ములుగు ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లిమహబూబాబాద్
- ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల కొమురం భీం అసిఫాబాద్
శనివారం 23మార్చి2024


# కార్మికుల నుండి అండర్ గ్రౌండ్ అలవెన్సు రికవరీని నిలిపివేయాలి



## ఏఐటియుసి డిమాండ్

**బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి)** :శాంతిఖని గనిలో కార్మికుల నుంచి అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ నిలిపి వేయాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రశాంతతను కాపాడడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి కంపెనీ మందమర్రి ఏరియాలోని గనులలో అరగంట అలవెన్స్ పేరుతో గత మూడు మాసాలుగా కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధానాలను సింగరేణి అధికారులు తక్షణమే విరమించుకోవాలని అన్నారు. సింగరేణి కంపెనీలో రోజురోజుకు పెరిగిపోతున్న అధికారుల అనవసరమైన ఆలోచనలను విరమించుకోవాలన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో కంపెనీలో పారిశ్రామిక వివాదాల చట్టం 1947 చాప్టర్ ఐదు లోని అన్ఫేర్ లేబర్ ప్రాక్టీస్ కొనసాగిస్తూ కార్మికులను మానసిక శోభకు గురి చేసే ఉత్తర్వులను విరమించుకోవాలని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘానికి కోడ్ ఆఫ్ డిసిల్ పెయింట్ ప్రకారంగా సమస్యల పరిష్కారంలో తగిన శ్రద్ధ తీసుకొని త్వరగా ఉత్పత్తి ఉత్పాదకత సాధించే విషయంలో కార్మికులను తగిన భాగస్వామ్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు ఇన్కమ్ టాక్స్ అలవెన్స్ లపై మినహాయింపు ఇవ్వాలన్నారు. గృహ నిర్మాణానికి రెండు గుంటల భూమిని కార్మికుల కేటాయించాలన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల వెన్నంటే ఉండి కార్మికుల, కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం యూనియన్ పనిచేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడు, ఫిట్ సహాయ కార్యదర్శి మంతెన రమేష్, బొంకూరి రామచందర్, పులిపాక స్వామి దాస్, రత్నం ప్రవీణ్, రామ్ కొమురయ్య, సాకే శ్రీనివాస్, సురేష్ బండి, రాజన్న మంతెన, భాస్కర్ పుట్ట, రాయలింగు, వెంకటయ్య, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, రిలే సెక్రెటరీ కార్మికులు పాల్గొన్నారు.

# గని ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మాణిరామ్ సింగ్



**బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి)** :ఎస్ఆర్పీ వన్ గనిలో ప్రమాదానికి కారకులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి వన్ రన్నింగ్ లైన్ లో సత్యనారాయణ అనే కార్మికునికి ప్రమాదం జరిగిందని, మందమర్రి ఏరియా స్టోర్స్ లో ప్రమాదవశాత్తు కర్రే రాజు అని కార్మికుడు చనిపోయి వారం రోజులు గడువక ముందే ఎస్ఆర్పి వన్ ఇంక్లైన్లో ప్రమాదం జరిగి సత్యనారాయణ అనే రూఫ్లేసర్ పుల్లి ని శుభ్రం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాళ్లు పులి లో ఇరుక్కుపోయి రెండు కాళ్లు తెగిపోయాయని అన్నారు. సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తి పై ఉన్న ప్రేమ కార్మికుల యొక్క ప్రాణాల మీద లేదని, రక్షణను గాలికి వదిలేయడం వలన కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస ప్రమాదాలు జరగకుండా డీజీఎంఎస్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం మార్చి నెల ముగుస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ఉత్పత్తి, టార్గెట్ మీద శ్రద్ధ చూపడం, రక్షణపై నిర్లక్ష్యం చేయడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈప్రమాదాల పట్ల టీఎన్టీయూసీ యజమాన్య వైఖరి పట్ల ఖండిస్తుందన్నారు. బెల్లంపల్లి రీజియన్, గోదావరిఖని రీజన్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, యజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గుర్తింపు సంఘం యూనియన్లు, సింగరేణి యాజమాన్యం సేఫ్టీ కమిటీలు సరిగ్గా పని చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా సింగరేణి సిఎండి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, కె భూపతి, ఎండి పాషా, ఎన్ వెంకటస్వామి, డి చంద్రమౌళి, ఓ జీవరత్నం, ఎం రాజయ్య, బుల్లు మల్లయ్య, ఎండి హాసన్, కొత్తూరు నారాయణ పాల్గొన్నారు.

# వైద్య కళాశాల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 23)**నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించుటకుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి, మిగిలి ఉన్న ఫర్నిచింగ్ పనులను త్వరితంగా పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పటిష్ట నిర్వహణకు కలెక్టర్తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ కిషన్, టీఎస్ ఎంఐడిసి అసిస్టెంట్ డైరెక్టర్ రాజగోపాల్ తాసిల్దార్ విశ్వప్రసాద్ తదితరులు ఉన్నారు.

# తల్లులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలి

## స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 22 , (జనం సాక్షి)** : గర్భిణీలు,బాలింతలు,పిల్లలు తప్పనిసరిగా పోషకాహా రం తీసుకోవాలని స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్టేషన్ ఘన్పూర్ సీడిపిఓ ఫ్లోరెన్సీ అధ్యక్షతన పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ పాల్గొని పోషక ఆహారం గూర్చి, చిరు ధాన్యాలపై అవ గాహన, బాల్యారంబదశ విద్య, తల్లులకు, మహిళలకు పోషక ఆహారం పై, వివిధ విషయాల గురించి తెలి యజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, 6 నెలలు నిండిన పిల్లల కు అన్నప్రాసన చేయించడం జరిగింది. అనంతరం పోషణ పక్షం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్లు, వివో అధ్యక్షురాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

## నాగేశ్వరరావు



**చిట్యాల మార్చి 22(జనంసాక్షి)** అంగన్వాడి కేంద్రాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, సిడిపిఓ అవంతి అన్నారు. శుక్రవారం మండలంలోని నైన్ పాక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ అవంతి, సూపర్వైజర్ జయప్రద పోషణ్ పక్వాడలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు చిరుధాన్యాలతో కూడిన భోజనం చేయాలని అప్పుడే పోషకాహార లోపం రక్తహీనత తగ్గించవచ్చని వివరించారు, అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి పౌరులుగా ఎదగటానికి అంగన్వాడీ కేంద్రాలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని, కేంద్రంలో ఇచ్చే పోషకార పదార్థాలన్నీ తల్లులు పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ముగ్గురు గర్భవతులకు శ్రీమంతం, నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసం జరిపిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుభద్ర, సుజాత, హైమావతి, కరుణ మోహర్, ఉనిసి, చైల్డ్ లైన్ శైలజ, స్కూల్ హెచ్ఎం ఊర్మిళా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెస్ కే అనూష, ఆశా వర్కర్స్ సాయి వేద, సుమలత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ ఈస్ట్, మార్చ్ 22 (జనం సాక్షి)** చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగం గా శుక్రవారం ఉదయం కమీషనర్ వరంగల్ పరిధి లోని ఉర్సు, కరీమాబాద్, రంగశాయి పేట, జన్మభూమి జంక్షన్ తదితర ప్రాంతాల్లో, పారిశుద్ధ్యం, నీటి సరఫరా తీరు ను పరిశీలించిన కమీషనర్ పటిష్టంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ నీటి వృధా ను అరికట్టడానికి ఆన్ ఆఫ్ వాల్వు లను ఏర్పాటు చేసుకునేలా చూడాలని, గార్బేజ్ నిర్వహణ ప్రణాళిక బద్ధం గా జరగాలని,చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, స్వచ్ఛ ఆటో ల ద్వారా చెత్త తరలింపు ప్రక్రియ జరగాలని కమీషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ డా. రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్ ఏఈ మోజామిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సిపి



**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికలు తేదీల ప్రకటనతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దయిన కటాక్షపూర్ ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భముగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకముగా వ్యవహరించాలని. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని. అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# నియజక వర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు

## ఎమ్మెల్యే రామారావు పటేల్ ను అభినందిస్తున్న నాయకులు



**ముధోల్,మార్చ్22(జనంసాక్షీ)**ముధోల్ నియోజకవర్గంలో 100 రోజుల్లో ఒక వంద నలభై కోట్ల నిధులు తెచ్చి ముధోల్ నియజక వర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు.ఈ సందర్భంగా పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్ కి ముధోల్ మండల బిజెపి నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.ముధోల్ లోని నూతన ప్రభుత్వాసుపత్రి భవననిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడం చాలా బాధాకరం తొందర్లో పనులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే ని ముధోల్ నాయకులు గ్రామ ప్రజలు కోరడం జరిగింది.దానికి ముధోల్ శాసన సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ ముధోల్ లో మధ్యలోనే నిలిచిపోయిన ప్రభుత్వ నూతన భవన నిర్మాణంతో పాటు ముధోల్ మండల కేంద్రంలో ప్రత్యేక నిధులతో అగ్రికల్చర్ డిప్లమా కాలేజ్. మార్కెట్ యార్డ్ నీర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.దానికి గ్రామ ప్రజలు శాసనసభ్యులు రామారావు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.ఇట్టి కార్యక్రమంలో ముధోల్ మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, ముధోల్ మండల ఇన్చార్జి తాటివార్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ తాటి వారి దశరథ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముత్యంరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# నూతన వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**జనం సాక్షి,చెన్నారావుపేట**మండలం లోని శంకరం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అజ్మీరా శ్రీను-సుజాత దంపతుల కుమార్తె స్వాతి-సుమన్ ల వివాహ వేడుకకు హాజరైన శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్,తాజా మాజీ సర్పంచ్ భద్రు నాయక్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దిన్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,సొసైటీ డైరెక్టర్ వీరా రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్,మాజీ సర్పంచ్ రాం చంద్రు నాయక్,పత్తి నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్,బుద్దు నాయక్, స్వామినాయక్, మొగులోజు దామోదర్,మురహరి శంకర్,జర్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ఎ.వి.యస్ కు ఘనమైన నివాళి

## టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ



**తొర్రూరు: మార్చి 22 (జనం సాక్షి)** ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం పోరాటాలు చేయడమే ఉపాధ్యాయ ఉద్యమ ఆదర్శనేత, అమరజీవి అప్పారి వెంకటస్వామికి ఘనమైన నివాళి అవుతుందని నివాళులర్పించారు. శుక్రవారం తొరూరు మండల కేంద్రంలో యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి (%AVS%) 23వ వర్ధంతి సభ యుటిఎఫ్ కార్యాలయం లో సంగం జిల్లా కార్యదర్శి బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ "ప్రాంతాలవారీగా, క్యాడర్ల వారీగా, మేనేజ్ మెంట్ల వారీగా ఉపాధ్యాయ ఉద్యమం చీలిపోయిన సందర్భంలో అందర్నీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను స్థాపించి, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా రాష్ట్రంలో అగ్రగామి సంఘంగా తీర్చిదిద్దారన్నారు. ఉపాధ్యాయుని సామాజిక హెూదా పెంపుదలకు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమాలు రూపొందించడంలో అప్పారి కీలక భూమిక పోషించారన్నారు. ఉద్యమ కార్యకర్తలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ వైఖరులు పెంచడానికి పాటుపడ్డారన్నారు. పౌరుల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడం రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎవియస్ స్ఫూర్తితో ఆ విధమైన కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా టీఎస్ యూటీ ఫ్ కోశాధికారి నాగ మల్లయ్య, ఎర్ర వెంకన్న, సీనియర్ నాయకులు బంధు నారాయణ తొర్రూరు , దంతాలపల్లి, నరసింహుల పేట , పెద్దవంగర, నెల్లికుదురు నాయకులు యాకూబ్, రంజిత్, నరసింహస్వామి,అజయ్, యకయ్య, వంశీకృష్ణ,పార్వతి, చిరంజీవి, లింగరాజు, జనార్ధన్, రాయలు, చైతన్య, వనజ ,కే. వెంకన్న, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి కనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.ప్రావీణ్య



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 23)**వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్.ఎన్నికలసంఘంనియమావళికనుగుణంగాఅంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారంవరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్ట్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డ్ లనుపరిశీలించిసమర్ధవంతంగా నిర్వహిం చుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం, అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ఫ్లైయింగ్ స్క్వా డ్స్ బృందాలు,9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు, 9 వీడియో వ్యూవింగ్ టీంలు నియమించగా నర్సంపేట నియోజకవర్గంలో 3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగానర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో గల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లను ఈవిఎం, గోడౌన్ ల వద్ద రక్షణ, భద్రతను కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ, ఎమ్మార్వో విశ్వ ప్రసాద్ , సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లోనే పౌష్టికాహారం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మల్లేశ్వరి,తహెరాబేగం



**పాలకుర్తి, మార్చి 22 (జనం సాక్షి)** అంగన్వాడి కేంద్రా ల్లోనే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లు బి.మల్లీశ్వరి, తహెరా బేగం తెలిపారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తొర్రూరు , పాలకుర్తి 1 సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు మడిపెల్లి కౌసల్య సోమయ్య, కమ్మగాని పుష్పలీల లతో కలిసి వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలతో పాటు 6 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ అంగన్వాడి కేంద్రాల్లోనే పోషకాహారం అందుతుందని తెలిపారు. చిన్నారులకు 6 నెలలు పూర్తికాగానే ఆహారం అందించాలని సూచించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు అందించాలని సూచించారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల బి.శోభ,బి. అనసూర్య, బి. రాణి, గీతా రాణి, నిర్మల, సుజాత, యాకలక్ష్మి, రాజేశ్వరి, పీహెచ్ ఎన్ డెబోర , సూపర్వైజర్ ఇంద్రాణి, గుమ్మడవెల్లి ఏలేందర్,ఏఎన్ఎం స్రవంతి, తో పాటు సఖి సెంటర్ నిర్వాహకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్రుని ఆదేశాలతో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

## ఎంపీటీసీ భూక్య శ్రీనివాస్ నాయక్

**డోర్నకల్, మార్చి 22 (జనం సాక్షి)**గ్రామలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎంపీటీసీ భూక్యా శ్రీనివాస్ నాయక్ అన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రుని ఆదేశాలతో శుక్రవారం డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో 3లక్షల వ్యయంతో గ్రామంలో 2 బోర్లు, మంచినీటి బావి మరమ్మతులు నూతన మోటర్లు వేయడం జరిగిందని ఎంపీటీసీ భూక్యా శ్రీనివాస్ నాయక్ అన్నారు. అదేవిధంగా గొల్లచెర్ల గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో త్వరలో రెండు లక్షల వ్యయంతో నూతన బోరు,పైప్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల క్షేమంకొరే ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీదని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ భూక్య శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజలు కూడా వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని నీటిని పొదు పుగా ఉపయోగించుకోవాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు పరిష్కరించే విధంగా శాసనసభ్యుడు రామచంద్రనాయక్ కృషి చేస్తారని అయినా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకపోతుల రమ్య శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గంధంసిరి ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాస్వా నాగయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మేకపోతుల వెంకన్న,ముద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

